SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వేంకటకృష్ణశర్మ, మావిడిపల్లి

నాడీనిదానము

మదరాసు, 1924

Record no. 406

Vēṅkaṭakṛṣṇaśarma,
Māviḍivajjhala

Nāḍīnidānamu

Madarāsu, 1924

Record no. 406

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వేంకటకృష్ణశర్మ, మావిడివజ్ఝల.
నాడీనిదానము / మావిడివజ్ఝల వేంకటకృష్ణశర్మగారిచే తాత్పర్యము వ్రాయబడినది.- మదరాసు : ఉప్పల వీరన్న శ్రేష్ఠి, 1924.
iv, 32 p. ;19 cm.
Record no. 406

Vēṅkaṭakṛṣṇaśarma, Māviḍivajjhala.
Nāḍīnidānamu / Māviḍivajjhala Vēṅkaṭakṛṣṇaśarmagāricē tātparyamu vrāyabaḍinadi.- Madarāsu : Uppala Vīranna Śrēṣṭhi, 1924.
iv, 32 p. ;19 cm.
Record no. 406


35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:


శ్రీ

నాడీనిదానము

[illegible] వేంకటకృష్ణశర్మగారిచే
తాత్పర్యము వ్రాయబడినది.

2344





ప్రకాశకులు:

ఉప్పల. వీరన్న శ్రేష్ఠి
[illegible] పేట, మదరాసు.

1924

 [వెల 8 అణాలు.

2344

చెన్నపురి : 'గోపతి' ప్రెస్సున ముద్రితము. —1924.

ఈ నాడీనిదానములో తెలిపిన వ్యాధులకు ఔషధప్రయోగములు మాచే ప్రకటింపబడిన రసయోగరత్నాకరము, వైద్యవిధానము అను గ్రంథములలో సమగ్రముగ నున్నది.

వినుడు.

శ్రీమదనంతకల్యాణగుణలీలామూర్తియగు పరమేశ్వరుం డిచ్ఛామాత్రంబున వినోదంబునకో, మఱిదేనికో సృజింపబడిన యీప్రపంచంబును జూడఁజూడ మనోల్లాసకరమై యనిర్వచనీయమై యున్నది. యీసృష్టికి పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము, అను యీపంచభూతములు ప్రధానపాత్రములై యుండి, తృణము మొదలు మహత్తువరకన్ని చేతనాచేతనములన్నిటియందును నిండుటకతననే ప్రపంచమను పేరుగల్గెను. యీప్రపంచములో యుక్తాయుక్తవివేచనజ్ఞానముగల మనుజసమాజ ముత్కృష్టమైనది. యిట్టియున్నతులైన మానవులు భగవాను ననుగ్రహమును పొందుటకై ప్రయత్నము సేయవలెను. మానవులు సేయు యీమహాప్రయత్నమునకు పురుషార్థములని పేరు. అవి ధర్మ, అర్థ, కామ, మోక్షములని చతుర్విధములు. ఈ పురుషార్థానుష్ఠానమునకు శరీరసౌష్టవమత్యవసరము. దృఢశరీరముగల్గుటకూడ, పురాకృతసుకృతపరిపాకమువలననేయని, పెద్దలనిర్వచనము. 'పూర్వజన్మకృతంపాపం వ్యాధిరూపేణబాధతే' యందురుకదా! ఏమానవుడు తనకీశ్వరుడొసంగిన, తను, మన, ధనముల, ధర్మయుక్తముగ నుపయోగింపడో వాడే శరీరమనోవ్యాధులచేతను, నిస్సంతాన కుసంతాన దరిద్రతాదుఃఖములచే తనుబీడితుడై, వికలమానసుడై తాజేయుకర్మములేవియో తెలిసికొననేరక యధఃపతితుడగును. వివేకులీవిషయమును ముఖ్యముగ గమనింపదగినది. పాతకపరిణామములలో నొక్కటియగు శరీరవ్యాధిని గుర్తెరుగుటకై నాడీపరిజ్ఞానమవసరము. ఈనాడులలో రోగనిదానములను దెలుపునాడు లెనిమిది. చేతులు రెంటియందు రెండును, పాదద్వయములందు రెండును, కుత్తుకకిరుప్రక్కల రెండును, ముక్కునకిరుప్రక్కల రెండును మొత్తము

మిదినాడులు. వీనిలో మణికట్టునకు క్రింద మూడంగుళముల స్థానములో చేతినాడులును, చీలమండలకు క్రిందు మూడంగుళములలో రెండునాడులును, కుతికకు రెండు ప్రక్కల రెండంగుళములలో రెండునాడులును, నాసామూలములో నొక్కంగుళ స్థానములో రెండును నాడులుండును. యీస్థానములందు ప్రాణవాయువులు సంచరించుచుండునని, వైద్యశాస్త్రములు పల్కుచున్నవి. చేతినాడివలన అజీర్ణము, ఆమదోషము, జ్వరమువచ్చుట, ఆకలి, వాతపిత్తశ్లేష్మముల చెడుపులు నెరుంగదగును. కంఠనాడివలన ఆగంతుకజ్వరము, దాహము, ఆయాసము, మైథునము, అలసట, భయము, కోపము, శోకము వీనిని తెలియందగును. నాసానాడివలన, చాపు, బ్రతుకు, కామము, కంఠరోగము, తలనొప్పి, చెవిబాధ, ముఖరోగము వీనిని గనుగొననగును. మరియు నీగ్రంథమున పెక్కులు నాడీలక్షణములు వివరింపబడియున్నవి. యీనాడీనిదానము చాలతప్పులతడకయై చదువుట కసహ్యమై యుండగ, జయశంకర్ అండుకంపెనీ స్థాపకులును, కనకకుసుమావళీ గ్రంథమాలాధికారులును, అగు, శ్రీ ఉప్పల వీరన్నశ్రేష్ఠిగారు పద్యములను జక్కగ సంస్కరించుటకును తాత్పర్యము వ్రాయుటకును ననుంగోరిరి. నేనసమర్థుండనయ్యు శ్రీవారిమాటలను ద్రోయంజాలక, యెట్టోవ్రాసి పూర్తి చేసితిని. యిందుగల పొరబాటులను, పాఠకమహాశయులు దిద్దుకొందురుగాకయనియు. మరియు నిట్టియమూల్యగ్రంథములం బెక్కింటిని ముద్రించి దేశోపకారముసేయుటకు శ్రీయుతులగు శ్రేష్ఠిగారికి ప్రోత్సాహ మొనగూర్తురుగాకయనియు, పాఠకులను ప్రార్థించు,

సుబ్బారెడ్డిపాళెము,
రక్తాక్షి, ఆషాఢ శుద్ధ ౭
బుధవారము.

విధేయసోదరుడు,
మామిడివజ్ఝుల. వేంకటకృష్ణశర్మ.



ఓం నమః ధన్వంతర్యై.

నాడీనిదానము

ఆంధ్రతాత్పర్యసహితము.

శ్లో. గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్,
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః.

క. కుడిచేయి పురుషులకు నిల
వడిచూడగవలయు నాడి వనితలకెల్లన్
ఎడమచెయి నరయువలయును
తడయక వైద్యుండు రోగతతి నెఱుగుటకై. 1

తా. మగవారికి కుడిచేతిని, ఆడవారికి యెడమచేతిని నాడిని పరీక్షింపవలెను.

నాడీనిదానము.

సీ. వాతధాతువునొప్పు వడివక్రగతితోడ
సర్పంబుకైవడి జలగమాడ్కి
మత్స్యగమనమును మండూకగతిబోలి
మందమై యొకవేళ మానియుండు
పైత్యధాతువు హంస పావురంబులమాడ్కి
నెమలి విధంబున నెగడుచుండు
శ్లేష్మధాతువుచెల్లు స్థిరముగా నొకవేళ
లకుముకిలావుకలాస్యగతిని

గీ. కుక్కుటమురీతి పిచ్చుక కునుకు నడక
మదగజమువలె మలయుచు మందగతుల
నడుచు నీరీతి ధాతువు నరులకెల్ల
తెలియవలయును వైద్యుండు తెలివితోడ.

తా. వాతనాడి :—వక్రముగను, చేపనడకవలెను, కప్పవలెను, మందముగను, తెలిసితెలియకను నాడి నడచును.

పిత్తనాడి :—హంస వలెను, పావురము వలెను, నెమలి వలెను నడచును.

శ్లేష్మ నాడి :—ఒకప్పుడు స్థిరముగను, లకుముకిపక్షివలెను, లావుకపిట్టవలెను, కోడివలెను, ఊరుపిచ్చుకవలెను, యేనుగువలెను మందముగ నడచును.

వాతశ్లేష్మనాడి.

ఆ. మొదలు పాముగతిని మొనరంగ నడచియు
వెంట కప్పవలెను దంటనడువ
వాతశ్లేష్మనాడి వర్తనం బనుచును
తెలియవలెను నిదియు ధీరమతులు. 3

తా. ప్రథమమున పామువలె జరజరపోవుటయు, పిదప కప్పవలె గంతులువేయు నటులుండుటయు వాతశ్లేష్మనాడీ లక్షణము.

వాతపిత్తధాతువు.

ఆ. మును పు కప్పవలెను మొనరంగనడచియు
వెంట నెమలినడక నంటెనేని
వాతపైత్యధాతు వని తెల్పుదురు దీని
భేషజోత్తములును పెంపుతోడ. 4

తా. మొదట కప్పవలెగంతులు వేయుచునడుచుటయు, తర్వాత నెమలివలె నిదానముగ నడచుటయు వాతపైత్యధాతువనవలెను.

ఆ. ముందు లావుకవలె పొందుగా నడచియు
వెంట నెమలివలెను వేగనడువ
వాతపైత్యనాడి వరుసతో దెలియుడీ
తత్వమెరిగినట్టి ధన్యమతులు. 5

తా. లేదా మొదట లావుకపిట్టవలెను, తర్వాత నెమలివలెను, నాడి నడచునేని దానిగూడ వాతపిత్త ధాతువేయనవలెను.

వాత పైత్య శ్లేష్మ ధాతులక్షణము.

ఆ. ముందు లావుకగతి మందంబుగా నడచి
నవుడె కోతివలెను నడుచు వెనుక
కేకి రీతినడువ లోకు లందురు ధరణి
వాత పైత్య శ్లేష్మ ధాతు వనుచు. 6

తా. ప్రథమమున లావుకపిట్టవలె నిదానముగను, తక్షణమే కోతివలె యొకప్పుడును, నెమలివలె మరియొకసమయమునను నడచునాడిని వాతపిత్తశ్లేష్మధాతువందురు.

రోగి కంఠశబ్ద లక్షణములు.

ఆ. వాతరోగికి మాట వకతీరుగావచ్చు
పైత్యదేహి మాట బహుళధ్వనియు
శ్లేష్మగాత్రునకును లేశమాత్ర స్వరము
ద్వంద్వివివిధగతుల దనరియుండు. 7

తా. వాతరోగము గలవాని కంఠశబ్దము నిదానముగను, పిత్తరోగి శబ్దము గళగళ ధ్వనియు, శ్లేష్మరోగికంఠ ధ్వని నీరసముగను, ద్వంద్వరోగి మత్తుక నాలైదురకములుగను శబ్దము వినవచ్చును.

నేత్రలక్షణము.

ఆ. వాతప్రకృతి కెపుడు వచ్చుకన్నుల నీరు
నొప్పిగల్గి పుసులు గప్పియుండు

పైత్యగాత్రుకనులు వచ్చన యెఱ్ఱన
శ్లేష్మతనువు కలరు శ్వేతగతియు. 8

తా. వాతరోగము గల వానికన్నులు నొప్పిగల్గి పుసులుకట్టి కన్నుల నీరు కారుచుండును. పైత్య శరీరికి కనులు పచ్చగను, యెఱ్ఱగను, శీతల దేహి నేత్రములు తెల్లగను ఉండును.

మ ల ప రి క్ష.

ఆ. మలముబద్ధమైన మఱి నల్లనైయున్న
వాతధాతు వెఱుపు వచ్చనయిన
పైత్యమంద్రు తెల్లబడిన ఆమంబైన
మలము శ్లేష్మ మిశ్రమైన ద్వంద్వ. 9

తా. మలము బద్ధమైనను, లేక నల్లగ నుండినను వాయువనియు, యెఱ్ఱరంగుగాని పచ్చరంగుగాని కల్గియుండిన పైత్యమనియు, తెల్లనైన శ్లేష్మమనియు, పలురకములుగనుండిన ద్వంద్వమనియు మలపరీక్ష చేసి వైద్యులు తెలిసికొనవలెను.

మూ త్ర ల క్ష ణ ము.

గీ. వాతరోగికి మూత్రంబు శ్వేతగతిని
పైత్యరోగికి యెఱ్ఱనై బయలుదేరు
శ్లేష్మరోగికి నురుగులై చిమ్ముచుండు
ద్వంద్వరోగికి మిశ్రమై దనరియుండు. 10

తా. వాతరోగికి తెల్లగను పైత్యరోగికి యెఱ్ఱగను, శ్లేష్మరోగికి నురుగులుగట్టియు, ద్వంద్వరోగికి అనేకరంగులుగను మూత్రమువచ్చును.

జి హ్వా ల క్ష ణ ము.

ఉ. నాలుకపచ్చనై పగిలినన్ మఱి వాతము యెఱ్ఱనై తగన్
నాలుకయుండెనేని వెసనల్లగనుండిన పైత్యమొప్పు నా

నాలుక తెల్లనై ద్రవము నర్మిలియున్న కఫంబు సన్నికిన్
నాలుకయెండి ముండ్లవలె నల్లగగన్పడుమానవాలికిన్. 11

తా. నాలుక పగిలినను, పచ్చగనుండినను వాతమనియును. యెఱ్ఱగ నల్లగనుండిన పైత్యము, తెల్లగ బంకగయుండిన శ్లేష్మము. నాలుకయెండి నోట తడిలేక గరుకులుగను నల్లగను ఉండిన సన్నిపాత లక్షణమని చెప్పుదురు.

సన్నిపాతధాతువు.

క. విను జిహ్వా మిశ్రమగుచును
కనువట్టిన ద్వంద్వరోగ కలితమనుమ్మీ
ఘనముగ నా సందులు దగ
తను దెలిసి నిదాన గుణము తా జేయదగున్. 12

తా. నాలుకపలురంగులు కల్గియుండిన ద్వంద్వరోగమని చెప్పుదురు. వైద్యు లీరహస్యము తెలిసి చికిత్సచేయవలెను.

గీ. సూక్ష్మద్వారంబులో దూరుచుంచురీతి
కుటిలశైథిల్య మందము లిటులగలిగి
సూక్ష్మగతులతోడ చూడంగవలయును
సన్నిపాతధాతు చందమిటులు. 13

తా. సన్నిపాత లక్షణమెఱుగుట మహాకష్టతరము. కావున సన్న జొక్కాలోనుండు చుంచునుపట్టునటుల, శ్లేష్మనాడిని గుర్తుపట్టవలెను. యిది సన్నిపాతలక్షణము.

ఆ. సన్నిపాతవ్యాధి సన్నిహితముగు నరుని
జిహ్వనలువుగంగు చింతగల్లు
ద్రవములేకముల్లు తరచుగాగలిగిన
ట్లుండుననుచు ననిరి మెండుగాను. 14

తా. సన్నిపాతగుణముగలవాని నాడి నల్లగను పిడుచకట్టిముండ్లవలె ఉండునని వైద్యు లెఱుంగవలెను.

అజీర్ణనాడీలక్షణము.

క. మదకరిరీతిని నడచుచు
పదలకను యజీర్ణనాడి వర్తిలుచుండున్
పదపడి దీపననాడియు
నిదురించెడి కాకిరీతి నెలమితోనుండున్. 15

తా. అజీర్ణగుణముగల నాడి మదపుటేనుగువలెను, దీపననాడి నిదురించు కాకివలెను ఉండును.

జ్వరనిదానము.

ఆ. దక్షయాగమణచి తగ నుగ్రుడైనట్టి
రుద్రు నగ్నికంట రూఢియైన
జ్వరముబుట్టె భువిని జనులకు మృత్యువై
రాజనంగ రోగ రాజనంగ. 16

తా. దక్షయాగధ్వంస మొనర్చిన రుద్రుని మూడవకంటి నుండి జనులను చంపుటకై రోగములకు రాజైన జ్వరము పుట్టినది.

క. వాతము పైత్య శ్లేష్మము
ఘాతజ్వరములు నజీర్తి పొలుపలరనభీ
ఘాతము ద్వంద్వజ్వరములు
నాతత సప్తజ్వరంబు లాయెను ధాత్రిన్. 17

తా. ఆజ్వరము, వాత, పిత్తశ్లేష్మజ్వరములనుటయేగాక ఘాత జ్వరము, అజీర్ణజ్వరము, అభిఘాతము, ద్వంద్వము అని జ్వరములు యేడు విధములుగ నుండును.

వాతజ్వరలక్షణము.

ఉ. వాతశరీరికిన్ జ్వరము వచ్చినమీదట మోమునల్లనై

శీతముగల్గి కోరికలుజెప్పదు నోష్టము లెండు తిమ్మిరిన్
చేతులు కాళ్లు తీట గరిజేయును నొప్పులు ఉష్ణ మల్పమున్
శీతలమందు వాంఛలను సేయును బద్ధవికారసంగతిన్. 18

తా. వాతదేహము గలవానికి జ్వరమువచ్చినయెడల ముఖము నల్లగను చల్లగనుండును. కోరికలుచెప్పడు, పెదవులెండును, తిమ్మిరిపట్టును, చేతులు కాళ్ళు తీట దురద పుట్టుటయేగాక నొప్పికలిగి, స్వల్పముగ ఉష్ణముచేసి, చల్లతనము పేక్షించును మలబద్ధముచేయును.

పైత్యజ్వరలక్షణము.

ఉ. ఎండుటనోరుచేదగుట యెఱ్ఱగనేత్రపురీషముండుటల్
పండుట్మ నిద్రబోవుటయు పొరుట దబ్బరలాడుచుండుటల్
మెండుగ దాహముండుటయు మేనుకుమిక్కిలిచమ్మరించుటల్
దండిగవాంతివెక్కిళులుతాపముబుట్టును పైత్యజంబుకున్.

తా. పిత్తజ్వరితునకు నోరుచేదుగలిగి యెండియుండును. కన్నులు అమేధ్యము యెఱ్ఱగనుండును. పరుండినిద్రపోవుట భేదులగుట ప్రేలుట దాహముగల్గుట చెమట దాహము వాంతిఎక్కిళ్లు శరీరము వేడి యివి యన్నియు పిత్తజ్వరము గలవానికి తప్పకయుండును.

శ్లేష్మజ్వరలక్షణము.

ఉ. దగ్గునువుబ్బనంబుకడుదప్పియుకుత్తుక నొచ్చుటూర్పులున్
కగ్గుమొగంబుకాంతిచెడుగల్గుట రొమ్ములొనొప్పిలేచుటల్
తగ్గుటమాటతీటయును తత్వములున్ బరికించిచూడగా
నెగ్గగుశ్లేష్మలక్షణము నేర్పుగ వైద్యుడెరుంగగావలెన్. 20

తా. దగ్గుట కడుపుబ్బరము, మిగుల దాహము రతికనొప్పి పెద్దయూపిరి దేనికాంతి తరుగుట ముఖముబ్బుట రొమ్మునొప్పి హీనస్వరము గజ్జి యివి శీతజ్వరలక్షణము.

వాతపైత్యజ్వరలక్షణము.

ఉ. కల్లలుబల్కు నిద్ర యధికంబునుగల్గు చెమర్చు దేహముర్
నల్లనబారుమోమునయనాంగకముల్ గడునొచ్చు నెవ్వఁడు
న్వెళ్లకబద్ధమౌమలము పెంపునవాతము పైత్యమిశ్రమై
యెల్లశరీరులందగిలి యేఁపును యాజ్వరభారమిమ్మహిన్. 21

తా. వాతపైత్య జ్వరమువలన బాధపడు రోగికిక్రింది గుణములు కల్గును. దేహము చెమర్చును. ముఖము నల్లగనుండి కండ్లు నొప్పిపుట్టును. మలమును బంధించును.

క. అలసటయు గగురుపొడుచుట
విలసిల్లగ గళమునొప్పి వెలిమోముగుచుర్
గలుగును వొక్కస దగ్గును
అలరగ విను వాతపైత్య మనురోగముకుర్. 22

తా. రోగికి అలసటకలిగి వెండ్రుకలు గగుర్పొడుచును. గొంతు నొప్పిపుట్టును. ఒకప్పుడు ముఖము తెల్లబారును. వెక్కిళ్లును దగ్గునుపుట్టిన వాతపైత్యరోగమని వైద్యుడెఱుగవలెను.

క. దేహముపొడుచుట నొచ్చుట
దాహము చమరించుటయును దబ్బరపలుకుల్
యేహపు దగ్గులు దగ్గుట
సాహసగుణ పైత్య శ్లేష్మ జ్వరమునకు దగున్. 23

తా. దేహమునపోట్లుపుట్టి దాహమధికమై చెమటపుట్టును. కల్లలాడును వికారముగు దగ్గకలిగి సాహసమును గలుగజేయుట పైత్యశ్లేష్మ జ్వరితుని గుణములనవలెను.

భూతజ్వరలక్షణము.

ఉ. ఎక్కుడుమాటలాడుకడు నెక్కుడుచూపులఁచూచినవ్వుచుర్
మిక్కిలి నిద్రబోవు విను మిక్కిలి భోజనవాంఛ వేకిచే

నృక్కుచునుండుపారుటను నృక్కుశరీరము వుల్కరించుటర్
వెక్కసమౌ ప్రలాపముల వెక్కసబొందును భూతవేకికిన్.

తా. అర్థము కానిమాటలాడుచు వెఱ్ఱి చూపులు చూచుచు నవ్వుచుండును. నిద్రయధికము అధికభోజనవాంఛ జ్వరముచే శరీరము చిక్కి భేదులుపుట్టును. వెండ్రుకలు జుంజారించుకొని ప్రలాపించు గుణములు గలవాడు భూతజ్వరితుడు.

అభిఘాతజ్వరము.

చ. జ్వరమతి తీవ్రతందనరు చల్వదనంబును నంబుకోరుదు
బ్బర పెడమాటలాడు పరిపాటిగ దాహము దేహమందు ని
బ్బరముగనొప్పులుర్ గలుగు మై చమరించును దీనిలక్షణం
బరయభిఘాతమండ్రుయదిపైన ముచేవని చేశరాదగున్. 25

తా. అభిఘాత జ్వరముగల్గినవాని లక్షణము తేవియగా తీవ్రజ్వరము చన్నీళ్లు త్రాగుటయందు దభిలాష విపరీతపుమాటలు దాహమెక్కువ శరీరముపోట్లు చెమ్మట యీలక్షణములు యెక్కువ ప్రయాణపు బడలికవలనను మిక్కిలి పనిచేయుటవలనను యీవ్యాధి తీవ్రమగును.

అజీర్ణజ్వరము.

గీ. జ్వరముగల్గును దగ్గు త్తిచేతనుంట
పిక్కలును కాళ్ళునొప్పుట వెక్కిళంబు
గల్గియుండుట ఆకలిగాకయుంట
చిత్రముగ తేపులొదవు నజీర్ణమనగ. 26

తా. జ్వరము వచ్చుటయు హీనస్వరమును పిక్కలు కాళ్లుతీపులు వెక్కిళ్లుపుట్టుట ఆకలికుందము మలము తెల్లన యీగుణములు అజీర్ణజ్వరమువచ్చిన వానికి యుండును.

ఆహికజ్వరలక్షణము.

సీ. యేకద్వయాహిక మిదియు త్రియాహిక
మరయ చతుఃపంచ యాహికములు
అర్ధరాత్రికవక్ష మమరమానజ్వర
మనవాతపైత్య శ్లేష్మమునగూడి
నివియాహికంబులు నిందుకుగుణమును
దేహంబు నొప్పి విదాహమాను
దాపంబు తలనొప్పి తనువుల్క లోదవును
చంకలుపిక్కలు చాలనొచ్చు

గీ. కడుపునొచ్చు నిద్రగల్గదపథ్యంబు
చేయ కాళ్లు మోమువాయు కడుపు
కండ్లువచ్చనాను కాలు చేతులు పడ
వేసినట్టులుండు వేడిపుట్టు. 27

తా. ఏకాహిక ద్వ్యాహిక త్రియాహికము అని అనేకవిధములుగలవు. హైవదములకు వంతుజ్వరములనిపేరు. వాత పైత్య శ్లేష్మముల వలన యీజ్వరములు సంభవించును. దీనిగుణములు శరీరమునొప్పిగొత్తుట, అతిదాహము, శిరోబాధ మేనిగగుర్పాటు, చంకలందును పిక్కలందును మిక్కిలిబాధ, కడుపుకుట్టు, నిద్రరాదు. దీనిపై అపథ్యముచేసిన యెడల కాళ్లుచేతులు కడుపువాచుట, కండ్లుపచ్చనగుట, కాళ్లుచేతులుచచ్చి శరీరము వేడిగనుండునని తెలిసికొనవలెను.

క. రెప్పలను గోళ్ల నెత్తురు
చొప్పడగా లేకయుండు స్రారదితనువునన్.
వొప్పుగ తెలుపై యుండును
చప్పున నిది యాహికంబు జ్వరమనగదగున్. 28

తా. మరియునీజ్వరమువచ్చిన, కండ్లు, గోళ్లు, శరీరము నెత్తురుచచ్చి తెల్లగపాలిపోవును.

రక్తము, మాంసము, చర్మము, అస్థి వీటి సంబంధములగు జ్వరలక్షణములు.

క. రక్తగత మాంసగతమును
రక్తి న్విను చర్మగతము రాణించంగా
యుక్తమగు నస్థిగతమన
వ్యక్తంబయి జ్వరచతుష్టయం బననొప్పున్. 29

తా. రక్తగతమనియు మాంసగతమనియు చర్మగతమనియు అస్థిగతమనియు జ్వరములు నాల్గు విధముగనుండును.

చర్మగతము.

క. మందగతి నాడినాడియు
మందము తలనొప్పి కొంతమాత్రము వేకిన్
పొందుగ దాహము గలుగుట
విందురుగా చర్మగతపు వేకనగదగున్. 30

తా. నాడీనడకమందముగను, స్వల్పశిరోబాధయు, స్వల్పజ్వరమును దాహముగను ఉండెనేని దానిని చర్మగత జ్వరమని చెప్పవలెను.

అస్థిగతము.

క. లోపల దాహము గల్గును
పైపైమరి చల్లనుండు పై తెలుపెక్కున్
చూపలరగ నతికుటిలో
ద్దీపితముగ వేకినస్థిగతమనగదగున్. 31

తా. దేహములోపల అతివేడిగనుండి పైకి చల్లగకనబడుటయు మేనుతెలుపెక్కుటయు, అస్థిగత జ్వరచేష్టలగును.

మాంసగతము.

గీ. జ్వరముతీవ్రమాను చమటయుగలుగును
వొడలునొచ్చుతంద్ర లొదవుపెదవు

లెండుచుండు దేహ మెలమి విదాహించు
గదరు మూర్ఛఘూంన గతికినొదవు. 32

తా. తీవ్రమైన జ్వరము తగులుటయు చెమటపట్టుట ఒడలు నొప్పుట తూగువచ్చుట పెదవులెండుట శరీరమున మంటలు పుట్టి మూర్ఛ గల్గించు దానిని మాంసగత జ్వరమని చెప్పుదురు.

రక్తగతము.

క. మతిభ్రమము న్నలసట
సతతము దాహంబు మూర్ఛ చెమటలుగలుగున్
అతితీవ్రమైన వేకియు
నతులితముగ రక్తగతము కవుపలనొచ్చున్. 33

తా. మనోభ్రాంతి, అలసట, విదాహము, మూర్ఛ, చెమట, తీవ్రజ్వరము, తలనొప్పి యీగుణములు రక్తగతజ్వరితుని లక్షణములగును.

సన్నిపాతనామములు.

సీ. సంధికమంతక సన్నిరుగ్దాహంబు
చిత్తవిభ్రమము శీతాంగమనగ
ఘనతర తాంద్రికకంఠకుబ్జములన
[illegible] కర్ణక భగ్ననేత్రములన
ఘనతర క్తష్ఠీవియును ప్రలాపంబును
నలిజిహ్వకయు నభిన్యాసమనగ
సం[illegible] సన్నిపాతములందు
సాధ్యంబులారు నసాధ్యమేడు

తే. దీని తెలిసి చికిత్సకు బూనినతడు
జగతిమెప్పొందు రోగంబు శాంతినొందు
సారతరదేహ శ్రీధరజగదధీశ
కామితార్థప్రదాయక కమలనాభ. 34

తా. సంధిక, అంతక, రుగ్దాహ, చిత్తవిభ్రమ, శీతాంగ, తాంద్రిక కంఠకుబ్జ, కర్ణిక, భగ్ననేత్ర, రక్తష్ఠీవి, ప్రలాప, జిహ్వక, అభిన్యాస ములను పదమూడు జన్నులలో సాధ్యములు ఆరు అసాధ్యములు యేడు అని తెలిసి చికిత్స సేయంజనును.

సంధికజన్ని.

ఉ. ఎప్పటిరూపమున్నటుల యేర్పడియుండును శూలగల్గుచున్
దప్పియు తంద్రగల్గుమరిదగ్గు విదాహము మేనుమిక్కిలిన్
నొవ్వులు నుప్పతిల్ల కడునొప్పుచు దేహము వాచుతంద్రికం
బొప్పగదీని వైద్యజను లొప్పుగ ముక్కిలి దెల్పగాదగున్.

తా. మేనికాంతి యెప్పటివలెనే యుండి నొప్పి, మనికిపాటు, దగ్గు, దాహము, దేహబాధ, దేహము వాపు గల్గియుండును. వైద్యులు దీనిని తెలియవలెను.

అంతకసన్ని.

క. అంతకసన్నికిదాహం
బంతగు దాపంబు భ్రమయు వరివెక్కిళ్ళున్
వాంతియు తలనూచుటయును
వింతగ మరి కల్లలాడు విధమెరుగదగున్. 36

తా. దాహము, తాపము, భ్రమ, వెక్కిళ్లు, వాంతి, తలతిరుగుట, కలవరించుట యివి అంతకజన్నిల[illegible]

ఉ. తాపముగల్గివిభ్రమ విదా[illegible]ముబుట్టును క[illegible]
దీపితమైన బోధయును [illegible]
[illegible]ముల్లు
[illegible] బెట్టిన దు[illegible]హంబగున్.

తా. తాపము, భ్రాంతి, దాహము, [illegible]
తిరుగుట, ప్రేలుట, మందము, [illegible], [illegible], చెమట, [illegible]
యీగుణములు రుగ్దాహము నెవరు.

చిత్తవిభ్రమము.

గీ. చిత్తవిభ్రమకును చెలువారవాతంబు
పైత్యమధిక మగునుభ్రమలుగలుగు
నొకరి బుణుకువదరు ప్రకటించి బొమ్మలు
ముణుచు తనువునొచ్చు కణకమీర. 38

తా. స్వల్పవాయువు, పిత్తాధిక్యము, మనోవిభ్రాంతి, పుణుకుట, వదరుట, కనుబొమలు ముడుచుట, తనుబాధ, యివిచిత్తవిభ్రమ సన్నిపాతలక్షణములు

శీతాంగము.

శా. తాపంబుక్కుసదగ్గువాంతిగలుగున్ తన్వున్ మహాశైత్యమున్
చూపున్ కంపమువెక్కిళుల్ గలుగుచున్సూచింపగాసందులం
దేప్రొద్దున్ మది నొప్పులిట్లు గలుగున్ తీవ్రంబుగా పాచనం
బొపల్మారును యిట్టిసన్ని వినుడీ బాగొప్పశీతాంగమున్.

తా. తాపము, పొడిదగ్గు, వాంతి, బలుశైత్యము, వడకు, వెక్కిళ్లు, కీళ్లు సర్వదానొప్పి, దిగులు, మూత్రవేగము, యివిశీతాంగవ్యాధికి గురుతు.

తాంద్రికము.

ఉ. దబ్బరలాడుతంద్రలును తాపముదాహముతీట మిక్కిలిన్
వుబ్బస[illegible]కన్నులు విస్ఫురించుచున్
[illegible]ను నాల్కయందునన్
ప్ర[illegible]వేకియుతాంద్రికంబుకున్.

తా. అబద్ధములాడుట, తూగు, తాపము, దాహము, తీట, ఉబ్బసము, పులుసునందచ్చ, కన్నులుతెలుపు, నోటనీరూరుట, నాలుకబరకలవలెనుండుట, జ్వరము యివితాంద్రిక జన్నికిలక్షణములు.

కంఠకుబ్జము.

చ. పెదపెదమాటలాడుతలవీచును నొచ్చును లేచుచుండుపై
దొడరిననొప్పిపుట్టుభ్రమతో సెవసించునుమూర్ఛనొందుక
క్కుడుగలిగించుదాహమునుకుత్తుకయున్ మరిసన్నబారుటన్
మెడగుదియించువెక్కిళులుమించునుయెంచగకంఠకుబ్జకున్.

తా. ప్రేలాపనలు, తలయూచుట, నొచ్చుట, పడకపుదురపుండుట, భ్రమపుట్టుట, బాధ, మూర్ఛ, వాంతి, దాహము, గొంతుసన్నమగుట, మెడకుదియుట, వెక్కిళ్లు, యీరోగములు కంఠకుబ్జము.

కర్ణికసన్ని.

గీ. తరుచులేచుట వణకును దగ్గుచుంట
కల్లలాడుటె వెక్కిళ్ళు గలిగియుంట
చెవులకొనలును వాయును జిహ్వవగుళు
సన్ని యిది కర్ణికం బనజాలు భువిని. 42

తా. పలుమారులేచుట, దగ్గులు, వణకు, ఒడలుతెలియనిమాటలు, వెక్కిళ్లు, చెవులువాపు, నాలుకపగుళ్లు, యిదికర్ణికజన్నియగును.

భగ్నాక్షిసన్ని.

క. కన్నులు దొడ్డై యుండును
కన్నులు మరి నీరుగారు కల్లలు బలుకున్
పన్నుగ భ్రమయును వణకును
కన్నులుమరి గానకుండు కడుభగ్నాక్షిన్. 43

తా. కన్నులుఉబ్బినీరుకారుట, ప్రేలుట, భ్రమ, వణకు, కనులచూపుమందమగుట, యీగుణములు భగ్నాక్షి సన్నిపాతమునకుండును.

రక్తష్ఠీసన్ని.

మ. నాలుకనెత్తుటందనరు నల్లనయైకదలున్ జ్వరంబులో
ప్రేలునుకంపమొందు మరిపెక్కులుగూయును పారిపోవువే

కీళులు దగ్గొకింతయునుకీడగు మూర్ఛయు నొందుమిక్కిలిన్
నాలుకపై నిముండ్లొదవు నొదలనొచ్చును రక్తయిష్టికిన్.

తా. నాలుకనలుపుతిరిగి నెత్తురుకారుట, జ్వరము, ఒడలువడకు, ప్రలాపము, పరుగులెత్తుట, వెక్కిళ్ళు, దగ్గు, భయంకరమూర్ఛ, నాలుకముండ్లవలెనుండుట, తలనొప్పి, యివి రక్తష్ఠీవి లక్షణము.

ప్రలాపసన్ని

క. వణుకును దేహము నొచ్చును
ఘనతరముగ లేచుచుండు కల్లలుపలుకున్
అనయము వేకియు దగ్గును
తనరప్రలాపమ్ము నొందు తరుణమునందున్. 45

తా. దేహకంపము, నొప్పి, పడకపొరలగనుండుట, పిత్తప్రేలాపనలు, జ్వరము, దగ్గు, యివి ప్రలాపజన్నియని పల్కుదురు.

జిహ్వకజన్ని

చ. పలుకకయుండునొక్కపుడు పైపయితాపమునొందదగ్గుటన్
గలుగును నాల్కముండ్లొదవు గ్రైకొని దేహమునిద్రనీల్గుచున్
సలుపును యట్టిపారుమరి చాలగ నూపిరి వేగిరంబుగా
సొలసెడిగుర్తులంగలిగి చూడగజిహ్వక జన్నికిందగున్. 46

తా. స్మారకముతప్పుట, ఒకప్పుడు పలువిధముల ప్రేలుట, దగ్గు, తాపము, నాలుక రంపమువలె నుండుట, నిద్ర, ఒడలువిరుపు, నొప్పి, ఖేదులు, ఊపిరి అధికముగ విడుచుట, జిహ్వాజన్ని లక్షణములివి.

అభిన్యాససన్ని

చ. చెమటయుదప్పియుంగలుగు సత్వముకొంతయు లేక పైత్యవా
తములులూధినుండుటయు తాపము నొప్పును బారియుండుట
న్నమరగ సోమతీవ్రమవు న్నొదలనొచ్చును నిద్రమించు నీ
క్రమమున నొప్పుచున్నమది గానగనౌనుయభీన్యసంబునన్.

తా. చెమట, దాహము, బలము, పిత్తవాతయుతధికము, వేడి, నొప్పులు, కొంగము రాంద్రించుట, తలనొప్పి, నిద్రలేమి, యీగుణముల భిన్యాససన్నిపాతమనవలెను.

సాధ్యాసాధ్యసన్నిపాతములు.

సీ. మునుకొని తాంద్రకు దినములు యేడును
దినములు పదియు అంతకు వినుండి
వరుస రుగ్దాహికిర్వది వాసరంబులు
చిత్తవిభ్రమకును నెలకంబు
పదియేనుదినము లేర్పడగ శీతాంగికు
తనరు నిరువదియైదు తాంద్రికకును
పదమూడు కంఠకుబ్జకు కర్ణికావకు
నెలలు మూడగుచుండు విలసితముగ

గీ. భగ్ననేత్రకు యెనిమిది పదిదినాలు
గాక రక్తష్ఠీవికి తెలియగా ప్రలాప
మునకు పదునాల్గు జిహ్వకంబునకు పదియు
నారు పదిహేనుగా యభిన్యాసమునకు. 48

తా. తంద్రజన్నియేడు, అంతకజన్నికిపది, రుగ్దాహికిరువది, చిత్తవిభ్రమకు యేడు, శీతాంగకుపదునైదు, తాంద్రికకు యిరువదియైదు, కంఠకుబ్జకుపదమూడు, భగ్ననేత్రకు యెనిమిది, రక్తష్ఠీవికిపది, ప్రలాపకు పదునాల్గు, జిహ్వకకు పదునారు, అభిన్యాసమునకు పదునైదుదినములును కర్ణికకు మూడునెలలు బలమై పిమ్మట తగ్గును.

సాధ్యసన్నిపాతము.

గీ. తాంద్రికయు తాండ్రికంబును తగుప్రలాప
చిత్తవిభ్రమ కర్ణికా జిహ్వకంబు
అనగ నివి యేడుజన్నులు వినుము మిగుల
సాధ్యమందురు వైద్యవిచారపరులు. 49

తా. తాంద్రికము, తంద్రకము, ప్రలాపము, చిత్తవిభ్రమము, కర్ణిక, జిహ్విక యీయారుజన్నులును సాధ్యములని వైద్యులుపల్కుదురు.

అసాధ్యసన్నులు.

గీ. వరగరుగ్దాహ మంతక భగ్ననేత్ర
కంఠకుబ్జయు రక్తేష్ఠి ఘనతయయిన
యొలమి శీతాంగము యభిన్యాసమనగ
సప్తకంబులు జన్ను లసాధ్యమరయు. 50

తా. రుగ్దాహము, అంతకము, భగ్ననేత్రము, కంఠకుబ్జము, రక్తేష్ఠి, శీతాంగము, అభిన్యాసము, యీయేడుజన్నులును అసాధ్యములైనవి.

దోషలక్షణము.

క. తరుణజ్వరముల యందును
దారకొన్న అపత్యములకు దోషములంటున్
అరయగ నిందులగుణములు
సరిపడవర్ణింతు వాటిసారము లెల్లన్. 51

తా. జ్వరములువచ్చియుండునప్పుడు అపత్యములవలన దోషములు చాలగలుగును. వాటినన్నింటి నీక్రింద వివరింపబడును.

చ. పులుసునుచేదుకారమునుపొందుగతియ్యదనంబునున్ వగ
ర్జలములుద్రావుశైత్యవుపచారముసేయుటకాంతసంగమున్
అలయుసుగంధద్రవ్యముల నంటుటదూరపుయాత్రరోదనం
బులును నకాలకార్యముల బొందిన వేకియుబుట్టుదోషముల్.

తా పులుసు, చేదు, కారము, తీపు, వగరు, పదార్థసేవనము, చల్లనినీళ్లుత్రాగుట, శైత్యోపచారము, స్త్రీనికలయుట, వాసనద్రవ్యముల నుతాకుట, దూరప్రయాణము, ఏడ్చుట, అకాలకార్యములు వీటివలన జ్వరము ప్రకోపించి జన్నిపుట్టును.

శా. శ్రీగంధంబును కప్పురంబువిడెమున్ స్త్రీలంటుటన్ జూచుట
స్వాబ్గోప్పున్ మృదుశయ్యపుష్పమున నింపారంగ కస్తూరిసం
భోగంబున్ ఘృతతైలశర్కరను హృద్భోజ్యంబులన్ వాడగా
రోగంబంటుమరక్తనూత్నవసనాద్లింగంబువృద్ధింగనున్.

తా. గంధమునుపూయుట, తాంబూలము, స్త్రీసంగము చూచుట, మెత్తనిపూలశయ్య, కస్తూరి, నెయ్యి, నూనె, చక్కెర, వీటితోవండిన పదార్థములు, క్రొత్త రుమాలునిగుడ్డలుకట్టుట, యివి తప్పక ఆపదగల్గించును [illegible] రోగి జాగ్రతగనుండవలెను.

క. జ్వరితు డపత్యముచేసిన
తరిమూర్ఛలు భ్రమలుదప్పి తంద్రిలుగలుగున్
ఉరమును వక్షము నొచ్చును
మరికల్లలు బలుకు బుద్ధిమంతులు వినుడీ. 54

తా. జ్వరమువచ్చినవా డపత్యముచేసిన, మూర్ఛ, భ్రమ, దప్పి, నిద్ర, ప్రక్క, రొమ్మునొప్పి, ప్రలాపము యివి కలుగును కావునను.

గీ. తరుణమగు వేకిలోపల తరుణిగవయు
దోషమునబుట్టు కాళ్ళు చేతులును చలువ
తనువునొచ్చును వణుకును తప్పులాడు
రొమ్ములో మంటలెగయును నమ్మితోడ. 55

తా. జ్వరము వచ్చియున్నపుడు, స్త్రీసంగమమైన, జన్నిపుట్టి కాళ్లుచేతులు చల్లనై శరీరమునొప్పియు, వణుకును, ప్రేలుటలును, రొమ్ము మంటలును గలుగును కావునను జాగ్రతవహింపవలెను.

మ. చలిమిన్ ముమ్మరునాల్గుమార్లుజ్వరమున్ జర్పింపగావచ్చు వే
కలరన్ జారును దప్పి కంపమును జిహ్వాంబంధ ముల్లాకు న
ట్టులుగానుండు శిరస్సునొచ్చునెపుడున్ వొప్పరగానీగుణం
బలరన్ వైద్యులుభీష్మశైత్యమగు దోషంబండ్రుయుర్వీస్థలిన్.

తా. అపథ్యదోషమువలన, మూడునాల్గుతూరులు జ్వరము ప్రతిదినమును తగిలి, దాహము, వణకు, నాలుకముల్లుగనుండుట, శిరోబాధ యీ గుణములుగల్గినరోగికి జన్నివచ్చెనని తెలియవలెను.

రక్తజిహ్వక.

క. ముల్లుదాకుట తడిగలుగుట
లరయగ మరి మెరుగు నాలుకగుటయు వేడిగ్
గలుగుట దుష్టవిదాహము
గలుగునది రక్తజిహ్వ కనిరిబుధేంద్రుల్.

తా. నాలుకగరుకును, జొల్లుకారుట, నాలుకయెఱ్ఱనగుట, జ్వరము. అతిదాహము యీగుణములు రక్తజిహ్వకకుండును.

శైత్యజిహ్వక.

క. పచ్చగనుండుట పగులుట
మెచ్చగముల్లుదాకి నాల్క నెప్పుడు జ్వరముల్
వచ్చుట భ్రమయుట చెమటలు
వచ్చినయటులుంట పిత్తజ్వర జిహ్వకకున్. 58

తా. శరీరము పచ్చగనుండుట, పగులుట, నాలుకముల్లుదాకినటు లుండుట, జ్వరమువచ్చుట, భ్రమ, చెమట, మూర్ఛ, హీనస్వరము, యివి శైత్య జిహ్వకాలక్షణములు.

జిహ్వక.

గీ. దారయగా జిహ్వకంబను దోషమునకు
ముల్లుదాకుటనాలుక మొద్దుబారు
నల్లనైయుండు భ్రమజెందు నశిమరగును
చమట దప్పియు గలుగును జగతియందు. 59

తా. జిహ్వకయను వ్యాధికి నాలుక రంపమువలెను మొద్దుబారి యుండుట, నల్లనగుట, భ్రమ, దురద, చెమట, దప్పి గుర్తులుండును.

విషమదోషము.

క. వేడియు తాపము దాహము
చేకొని కుటిలంబు నాడి జెందును చమటల్
గైకొను మూర్ఛలు నుదరము
చేకొనగా నుండు విషమ దోషంబునకున్. 60

తా. జ్వరము, తాపము, దాహము, వికారము, నాడినడకతప్పుగుట, చెమట, మూర్ఛ, కడుపుపెరుగుట యివి విషమదోషములందురు.

ఉన్మాదజ్వరము.

క. మదమోహ భ్రమశీర్ష
వ్యధవక్త్రము చేదునీరు పారునుకనులన్
పదరు మనోవైకల్యము
గద యున్మాదజ్వరంబుగా నెఱుగదగున్. 61

తా. మదము, తాను చేయుచున్నది తెలియకుండుట, భ్రమత, తలనొప్పి, నోరుచేదు, నీరు కన్నులనుండికారుట, చిత్తవికారము, యివి ఉన్మాదజ్వరలక్షణములు (పిచ్చికలిగించునది).

ఆగంతుకజ్వరము.

క. కరపాదంబుల శీతము
శిరమున బలునొప్పినాడి సింధురగతిదు
ర్భరమగు తీవ్రజ్వరమున
కరయగ నాగంతుక జ్వరాభిధమయ్యెన్ 62

తా. చేతులుకాళ్లు చల్లనగుట తలనొప్పి చేతిధాతువు ఏనుగువలె నడచుట తీవ్రజ్వరము వీటని ఆగంతుక జ్వరమని పెద్దలైన వైద్యులు చెప్పుదురు.

దైవతజ్వరము.

క. కలలో గలియం జూచుట
వలచుట భ్రమపడుట నవల వణకుట నిదురల్

వెలితగుట వొళ్ళునొచ్చుట
అలసటలుం దేవతాజ్వ రాఖ్యకు జెల్లున్. 63

తా. కలలుకనుట, కలలోసంగమము, అందరి పైబడుట, భ్రమయగుట, వడకుట, నిద్రరాకుండుట, శరీరమునొచ్చుట, అలసట యివి దైవతజ్వర లక్షణములు.

తరుణజ్వరము.

క. సన్నముగా జ్వరముండును
కన్నులు రక్తాభ మగుచువ్యసనము భ్రమల
త్యున్నతి గలుగు ప్రలాపము
లెన్నగ తరుణజ్వరంబు నెవరికినైనన్. 64

తా. స్వల్పజ్వరము కనులుఎఱ్ఱ వగుట యేడ్చుట ప్రేలుట యివి తరుణ జ్వరమునకుండు లక్షణములు.

సంతతజ్వరము.

క. బండవలె కాలుచును మే
నెండునుదగ కొండవలెగును యెప్పుడు జీర్ణం
బుండును కన్నులు గోళ్లును
పాండువులగు నిత్యసంతతంబున కెలమిన్. 65

తా. శరీరము మిక్కిలి వేడిగనుండుట జీర్ణశక్తియుండుట కండ్లు గోళ్లు తెల్లబారుట యివి సంతత జ్వరమునకు గుర్తులు.

స్ఫోటకజ్వరము (అమ్మవారిజ్వరము).

క. తనువైకల్యము దాహము
తనునొప్పియు కనులువారి ధారలగుటయున్
కనుగవలొప్పు స్ఫోటక
మనెడుజ్వరమగును నిలనునరులకు నెపుడున్. 66

తా. ఒగ్గు విరుపులు దాహము ఒళ్లునొప్పి కన్నుల నీరు కారుట యివి స్ఫోటక జ్వరలక్షణము అని తెలియవలెను.

త్రిదోషజ్వరము.

గీ. చెలుల తరుణజ్వరంబున గలయుదోష
మెలమి భ్రమయును తలపాద యుగములందు
శైత్యమును గాత్రవైకల్య చపల తాప
ముల్గలిగిన ముద్దోష మెలమిదనరు. 67

తా. జ్వరము వచ్చుచుండునప్పుడు స్త్రీలతో రమించిన యెడల తల కాళ్లు చల్లనై చిత్తవికారము చపలము తాపము దేహములో చెప్ప రాని బాధకలిగి జన్ని పుట్టును.

మారీజ్వరము.

క. హీనప్రాణము దగ్గును
కానిస్వప్నములు కంపు గలుగు ప్రవృత్తుల్
మాననిమంటలు మూర్ఛలు
బూనిన మారీజ్వరంబు భువి నెన్నదగున్. 68

తా. బలహీనము దగ్గు దుస్స్వప్నములు కంపు భేదులు మంటలు మూర్ఛ యివి మారీజ్వరలక్షణములు.

మాహేశ్వరజ్వరము.

క. జ్వరమతి తీవ్రము కనుగవ
యెరుపును దాహంబు శీత మెచ్చటనైనన్
దొరగదు మాహేశ్వరమన్
జ్వరమునకున్ సకలశాస్త్ర సమ్మతమగుచున్. 69

తా. తీవ్రజ్వరము, కనులుఎఱుపు, దాహము, శరీరము కొంచెమైనచల్లగ లేకుండుట, యిది మహేశ్వరజ్వరలక్షణములు.

వైష్ణవజ్వరము.

క. జ్వర మంతర్గతమై దు
ర్భరశీతము నిద్రతీవ్ర బాధలుకలుగున్

ధరలో వైష్ణవ జ్వరమని
యెరుగందగు దీనివైద్య లెలమి గణింపన్. 70

తా. జ్వరము వెలుపల లోపల గర్భమందే కాయుట, శీతలాధిక్యము, దేహము తీవ్రబాధ, యాగుర్తులు వైష్ణవజ్వరమనబడును.

మూర్ఛ జ్వరము.

క. దేహము మంటలు మెండును
దాహము ఘర్మమును మూర్ఛ దగ్గుత్తికయుక్
కూహక మూర్ఛలు శోషన
మూహము కాలజ్వరంబు మెన్నిటులెన్నన్. 71

తా. దేహమున వేడిమి, దాహము, చెమట, మూర్ఛ, హీనస్వరము, అపస్మారమూర్ఛ, శోష, జ్వరము, ఎక్కిళ్ళమూర్ఛ జ్వరమని తెలియుడు.

జ్వరముక్తలక్షణములు.

క. తలయును దేహంబును కడు
చులకనయై ముఖమునకములు చూడగ బాగై
తెలివిగ చెమ్మట గ్రమ్మిన
నిలలో జ్వరము క్తనుముచు నెన్నుదు రార్యుల్. 72

తా. తల శరీరము తేలికలై ముఖము కనులు కళగలిగి చెమటపట్టిన, జ్వరము వదలినదని తెలిసికొనవలెను.

జ్వరమునందు అసాధ్యగుణములు.

క. యొగరొప్పు దగ్గు వాకర
దగహిక్కలు చెమట రుచిర తనుభంగము నే
పగు కోపం బతిసారము
తగును దశోపద్రవములు తాపజ్వరికిన్. 73

తా. జ్వరము ముమ్మరముగ వచ్చి యుండునపుడు రొగశ్వాసము, దగ్గు, వాంతులు, వెక్కిళ్లు, చెమట, మేనికాంతిచెడుట, కోపము అతిసారము, మొదలగునవి కలిగినేని అసాధ్యజ్వరమనవలెను.

సప్తవిధదోషములు.

క. వేడియు దాహము మంటలు
దాకుటిలంబైన తీవ్రతరమైన మహా
వ్యాకులపు నాడి మూర్ఛలు
గాకలునుం విషముదోష గతగుణములగున్. 74

తా. జ్వరము, దాహము, మంటలు, సూక్ష్మగ్రాహులైన వైద్యులు కూడ తెలిసికొనలేనట్లు ధాతువు నడుచుట, మూర్ఛ, కాక, విషమించుట, యివి యేడువిధములైన దోషములందురు.

శీతవిషము.

శా. ఝామముకు ఝామము కాధ్యమగు శైత్యముతీవ్రతరజ్వరంబు జిహ్వామృదుహీనమై కఠినమై యతికంటకమై శిరార్తి మూర్ఛా
మద మోహ దాహములు సంభవమై వెస రెండునాళ్ళకు, న్నా
మరి శేయుశీత విషమాహ్వయమంద్రు మహారుణోస్థలిన్.

తా. అప్పటప్పటికి శ్లేష్మము అధికమై సహింపరాని జ్వరమును నాలుక ముల్లువలె కఠినమయి యుండుట భరింపరాని శిరోవేదన మూర్ఛ ఒడలు తెలియక తలతిరుగుట దాహము కలిగి రెండుదినములకే అపస్మారము కలిగించునట్టి విషమరోగము శీతవిషమని చెప్పుదురు.

సంగదోషము.

శా. తరుణపు వేడిగల్గి వనితాసంగవయం జనియించు దోషమే
నరునకునైన పాదచరణంబుల శీతము విభ్రమంబు బం
ధురముగ మేను నొచ్చుటలు తాపము దాహము ప్రలాపముల్
గురుతుగ సంగదోషమని కోవిదులెల్ల గణింతురిమ్మహిన్. 76

తా. జ్వరముగాని మరి యేవ్యాధిగాని కలిగియుండు సమయమున స్త్రీసంపర్కము చేసినచో చేతులు కాళ్లు చల్లనై భ్రాంతి శరీరము నొచ్చుట తాపము దాహము ప్రలాపము పుట్టి దోషించిన దానిని సంగదోషమని గణింతురు.

ఉ. నాలుక నీల పీత తరుణారుణభాతి ధవర్చిపాదముల్
కేలుగవల్ హిమాంబు జిలకించిన రీతిని చల్లనై ప్రలా
పాలన శోష మూర్ఛ విపులానలకీలలు వేకిచేత నం
చాలన జేసి మానవులు చావగ జేయును జిహ్వాదోషముల్.

తా. తెల్లగ నల్లగ రొజ్జగనుండు నాలుకను చల్లబడిన చేతులు కాళ్లును, అర్థము లేని మాటలును శోష మూర్ఛ తీవ్రతరజ్వరము వీటిని సంగజనిత దోషముగ భావింపవలెను.

అపత్య దోషము.

క. హృదివేతన మూర్ఛభ్రమ
మద మోహ ప్రలాపచయము మనుజులకొదవన్
గదవేగ మపథ్య గుణా
స్పదమయి గనుపడును రోగభవహేతుకమై. 78

తా. రొమ్మునొప్పి మూర్ఛ దిక్కు తెలియకుండుట అక్రమక్రమములు తెలిసికొనకుండ మాటలాడుట యీగుణములు. అపథ్యమువలన పుట్టు రోగమును పుట్టించును.

త్రిదోషము.

ఉ. అతిపైత్యంబును శీతముం భ్రమయును సర్వాంగవ్యథాదోష వి
శ్రుత సంతాపపిపాస కానతను భీః భూలామహాత్కంప వి
శ్రుతకంఠస్వరసాతిసారమహదాక్షీణ్ణంబు సంధిల్లును, ధ్ధతి వృ
ద్ధ్విగనగా త్రిదోషజనితాంతం బంద్రు వైద్యోత్తముల్.

తా. పిత్తము శీతలము భ్రమ ఒడలిపోట్లు తాపము దాహము పెద్దవూపిరి వణకు పెద్దగొంతు భేదులు యీలక్షణములు త్రిదోషమువలన పుట్టునని వైద్యులు వాడుదురు.

అన్నదోషము.

మ. భూమిని నన్నదోషమున బుట్టును దాహము శోష హిక్కలున్
మోమున వారిపాదకర మూలములున్ నెనలేని మంటలున్

భీమతర జ్వరము భేదవ్యతను వ్యథకరతలాంఘ్రులున్
శోమలహీన జిహ్వయును కుచ్ఛితభాషలు తుచ్ఛరోగముల్.

తా. అన్నదోషమువలన, దాహము, శోష, వెక్కిళ్లు, ముఖము కాళ్లు చేతులు మంటపుట్టుట, తీవ్రజ్వరము, ఒడలినొప్పి, నాలుకమందము, కుత్సితమైనమాటలు, యివి అన్నదోషమువలన పుట్టును.

సాధ్యాసాధ్యములు.

గీ. సప్తవిధదోష ముపసన్నిపాతములును
యేడుదినముల కొక మితంబివియు గాక
పదియునైదునురోజుల గుదురుననియు
యేడులోన త్రిదోషము యేటి చంపు. 81

తా. ఏడువిధములైన జన్నులును ఉపజన్నులును దోషములును, యేడుదినములు, పదునైదుదినములు, యీగడువు దినములలో ఆరోగ్యమిచ్చునవియు, యేడుదినములుదాటిన పదిరోజులలో చంపునవియు కలవు.

జంతుదోషము.

చ. కరపాదంబులు తిమ్మిచెమ్మటమహాసంరంభమా దాహముల్
జ్వరముల్ కన్నులు మబ్బుగమ్మికరినాజిహ్వప్రలాపాదులున్
యురముల్ బర్వనుకుక్షిశూలయును నత్యుష్ణంబు తాపంబును
న్నిరము నేన్వేదయుతంబు మూర్ఛలును జంతుర్దోషము న్జెప్పగాన్.

తా. కాళ్లు చేతులు, తిమురు, నీళ్లుగా చెమటపట్టును, దాహము, జ్వరము, కనులు చూపుతక్కువ, నాలుకమందము, ఉష్ణము, తలచెమర్చుట, మూర్ఛ, యివి జంతుదోషలక్షణములు.

వాతమేహప్రకృతి.

సీ. తనువు శ్యామల వర్ణతనుగాంచి లోభియై
యిచ్చి చింతించును నిచ్చనిచ్చు
పరనింద లేచేయు పరద్రవ్యములగోరు
నొరులజూచిన నోర్వకుండు నెపుడు

యెప్పుడురోగియౌఁ దప్పకయేప్రొద్దు
పరదారసంగమం బరయుఁగోరు
రతివేళలందు పైత్యాతిశయంబగును కొవ్వు
వృద్ధియై దేహంబు విఱ్ఱవీఁగ
తే. మెల్లగను మాటలాడును మేలుకొన్న
మృషలునాడును మర్మమొక్కరికి నీడు
మగువలందును వైరంబు మరియుఁగలుగు
నరయఁడెబ్బది నాలుగు నాయువుండు. 83

తా. దేహమునల్లన, లోభి, యుచ్ఛిష్టపిదపచింత, జంబము, పరుల నతిట్టుట, యితరుల సొత్తులకోశ, అసూయ, సర్వదారోగము, పరస్త్రీ సంగతుడు, సంగసమయమున పైత్యాధిక్యము, మేను పెరుగును, మెత్తని మాటలు, అబద్ధవాక్యములు, రహస్యమును తెలుపడు, కామినులతో వైరము, ఆయుర్దాయము డెబ్బదినాల్గుసంవత్సరములు, వాతమేహశరీరుని గుణము లిట్టివి.

పైత్యదేహలక్షణము.

సీ. పసిడికాంతియు గల్గి వెలుచని దేహంబు
యెండ కోర్వఁగలేక నుండునెపుడు
తనవారిపై చాల దయతోడవర్తించు
పులుసును మధురము లొప్పెసగఁగోరు
స్త్రీలపై వాంఛలు చెన్నొందు పరిమళ
ద్రవ్యంబు గోరును దయయుగల్గు
కోపంబువడి మాట గుట్టైన చింతన
యెల్లప్పుడును ధైర్య చిత్తముండు
గీ. మగతనంబందు మరిబలంబు గనుపరచు
పుణ్యదేహంబుగలిగియు పొదలుచుండు

అమరి నూరేడులాయువు నమరియుండు
పైత్యదేహికియివియన్ని జరగుచుండు. 84

తా. బంగారువంటిశరీరచ్ఛాయ, ఉష్ణశరీరము, యెండకు తాళ జాలకుండుట, బంధువులయందాదరణ, పులుసు తీపియందిష్టము, స్త్రీల యందును వాసనద్రవ్యములందును యిష్టము, దయ కోపము పలుకువేగము దీర్ఘాలోచన ధైర్యము రతియందు సమర్థత సుకృత దుష్కృత విక్రమము నూరేండ్లాయువుగల్గి పిత్తదేహము గలవాడుండును.

మేహదేహలక్షణము.

సీ. మధురాన్నమునుగోరు మంచిగంధముగోరు
శీతాన్నమునుగోరు చెలువుమిగుల
దధితక్రమునుగోరు తాంబూలమును గోరు
స్నానదానంబు స్త్రీసంగమంబు
స్నేహవాంఛలుగలిగి సాహసియగుచుండు
ఆడబిడ్డలయందు నడలుచుండు
అనుకూలవత్నితో అనుదినంబును గోరు
పుత్రులయందు వైరము వహించు
గీ. అరయఁబాదంపుభాగము లగ్నికోలు
నూష్ణవస్తువు ప్రియముగానొప్పుచుండు
మేహదేహికినివియన్ని మెలఁగుచుండు
అరయ నాయువువీనికి దీర్ఘముండు. 85

తా. రుచికరమైనభోజ్యములును, సుగంధమును, చల్లనిఅన్నమును, పెరుగు, మజ్జిగను, తాంబూలము, స్నానదానసంగమములు, స్నేహము, ప్రీతి, సాహసము, ఆడుబిడ్డలపై ప్రేమ, యోగ్యమైన స్వస్త్రీ సంభోగము, కొడుకులమీదకోపము, అరకాలివేడి, వేడిపదార్థములందు ప్రీతి, యీ గుణములుకలవాడు మేహ శరీరి. వీనికి బదిసంవత్సరము లాయువని తెలియుంగునది.

శ్లేష్మదేహలక్షణము.

సీ. పాండువర్ణము మేనువచ్చినరాలును
నిస్సత్వచే మీరి నెమ్మినుండు
పీలస్వరంబును పెంపొంద దగ్గును
దీర్ఘదేహములోన దీనవృత్తి
గలుగునత్యాపేక్ష ఘనమైన క్రోధంబు
కన్నులనీరును గారు నెపుడు
మలబద్ధమైయుండు తలనొప్పి చెన్నొందు
పిమ్మట నొకరి నేరమ్ములెన్ను
తే. అన్నదమ్ముల గొట్టి యిల్లాలిదిట్టి
చింత నొందుచు భరమున చేదు మైల
వస్త్రములు యింతిగూడిన వచ్చు వేకి
అరువదిన్నాళ్లు యేండ్లు శ్లేష్మంబు తనువు. 86

తా. దేహచ్ఛాయ తెలుపు నరములు పచ్చివి నిస్సత్తువ సన్న గొంతు దగ్గు మిక్కిలి పొడవు దుర్బలము అపేక్ష క్రోధము నీరుకారు కన్నులు మలబద్ధము తలనొప్పి యితరులపై నేరములు వెదకుట భ్రాతృ భార్యలందు ద్వేషము పిదప చింత మలినపుగుడ్డలుకట్టుట సంగమముచేసిన జ్వరమువచ్చుట యీగుణములు గల శ్లేష్మశరీరి అరువది వాగ్లేండ్లా యువు గల వాడగును.

గుల్మలక్షణము.

క. అతితృష్ణమీద నన్నము
సతతము భుజియించిరేని సంధిలుగుల్మం
బతి యా! లివై జలములు
మృతిద్రావ భగంధరనడు తెవు లుదయించున్. 87

తా. ఆకలిఅధికమని అన్న మెక్కువ తినినయెడల గుల్మవ్యాధిక లుగును. దుర్గంధయుక్తమైన త్రేపులుపుట్టి ఆకలిచచ్చి మరణము నెత్తికి తెచ్చునది గుల్మవ్యాధి.

భుక్తాభుక్తపదార్థములు.

సీ. అతిమధురంబైన అగ్నిమాంద్యం బగు
నామ్లమధికంబైన నపుడు దేహి
చిత్తవైకల్యంబు జేయును గుల్మంబు
లవణంబు మించిన లలితదృష్టి
మధ్యమంబై తోచు నదికారుమదిచాల
గైకొన వాతంబు గలుగజేయు
తిక్తంబు నధికమై దీపించువైద్యంబు
అధికహాయనములు నట్టియుండు
గీ. నివ్విధంబున షడ్రుచులెరిగి మతము
దప్పకను దిన్నవాని కెంతయును రోగ
సముదయంబులు జెందవు సర్వకాల
మధికగుణమిచ్చు మహిలోన మానవులకు. 88

తా. తీపిని యెక్కువవాడు వానికి అగ్నిమాంద్యము, పులుసు యెక్కువ తినువానికి మనోభ్రమతోకూడిన గుల్మము, ఉప్పు అధికముగ చేర్చుకొనిన చక్కనిచూపు, కారము మెక్కువగ తినువారికి వాతము సేయును. చేదువస్తువులనుతినిన దీపనశక్తియు ఆరోగ్యము గల్గజేయును. యీ యాహారవిధములను తెలిసి మితముగ భోజనముసేయువా డారోగ్యవంతుండగును.

క. వగవానికి బహుభాషికి
తగమిగుల నపథ్యవకును తామసమతికిన్

మొగసకెము లాడువానికి
తగవైద్యము జేయరాదు ధన్వంతరియున్. 89

చ. క్షితి నొకవైద్యు జీవనము ఛీయనిరోతు రదేల రోగియుం
బ్రతికినయింటి దేవతలు జావడువైద్యుడు సోదెకత్తెయుం
చతురులెయంచు నల్గురికి సాధ్యముగాగను కీర్తివచ్చుగా
మృతిపడిజెందెనేని అపమృత్యువు వైద్యుడటంచు దల్తురా
యితరుల పేరు జేకొనరు హీనులకార్యము వైద్యకృత్యముల్.

మ. అవనిపుడాదరించిన భటాళి భటత్వము వైద్యు వైద్యముం
కవి కవితాచమత్కృతియు గాయకుగానము లక్షసేయునా
యవనిపు డాదరించని భటాళిభటత్వము వైద్యువైద్యముం
కవికవితాచమత్కృతియు గాయకుగానముగవ్వసేయునే. 91

నాడీనిదానము
సంపూర్ణము.





గోపతిప్రస్, చాకలపేట, మదరాసు.—1924.

2344

2344

END OF
TITLE